
# నవతరం
నేటితరం కోసం...

## తెలంగాణ స్టేట్

ఆదివారం | 25-01-2026 | పేజీలు : 4


## TS POLICE ఇంకా TG POLICE కాలేదా..?




హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఝా అనే సంక్షిప్త రూపం అధికారికంగా ఉపయోగంలోకి వచ్చింది. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయంతో ఝా ను రద్దు చేసి, ూ+ను అధికారిక సంక్షిప్త రూపంగా ప్రవేశపెట్టింది.

ఆ నిర్ణయం కేవలం నామమాత్రం మార్పు కాదు.. రాష్ట్ర గుర్తింపు, పరిపాలనా ఏకత్వం, అధికారిక వ్యవహారాల్లో స్పష్టత కోసం తీసుకున్న విధానపరమైన అడుగు. ప్రభుత్వ శాఖలన్నీ దశలవారీగా ఈ మార్పును అమలు చేశాయి. బోర్డులు, లేఖలు, వెబ్?సైట్లు, అధికారిక పత్రాలు అన్నింటిలోనూ ూ+ కనిపించడం మొదలైంది. అయితే ఇదే సమయంలో ఒక ముఖ్యమైన శాఖ విషయంలో మాత్రం స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోంది. అదే తెలంగాణ పోలీస్ శాఖ. తాజాగా ఒక కంప్లైంట్ పిటీషన్ ఇచ్చినప్పుడు, ఆ పిటీషన్ స్వీకరించబడిందని

మిగతా 2లో


## తప్పుదోవ పట్టించే సమాచారాన్ని పరిగణలోకి తీసుకోం

2లో

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్**






PRESS RELEASE

హైదరాబాద్, నవతరం: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 243/2024 కేసు దర్యాప్తులో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.టి. రామారావు కు నోటీసు జారీ చేశాం. దీని ప్రకారం, 2026 జనవరి 23 న ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్?లో దర్యాప్తు అధికారి ఎదుట హాజరు కావాలని ఆయనను

మిగతా 2లో

## భూ కాబ్జాలో నయా ట్రెండ్




- ఇల్లు కట్టొద్దు, డబ్బాలు వేయండి
- ఇల్లు కూలుస్తారు, డబ్బాలు వదిలేస్తారు
- ఇది గాగిళ్ళాపూర్ లో షాడో కౌన్సిలర్ మాస్టర్ మైండ్
- ఇది నిజమేనని నిరూపిస్తున్న రెవెన్యూ అధికారులు

గాగిల్లాపూర్ / దుండిగల్: మేడ్చల్ జిల్లా దుండిగల్ మండల పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ లో నయా ట్రెండ్ నడుస్తుంది. ఈ ప్లాట్ నాది, ఆ ప్లాట్ నాది అంటూ అమాయక జనాలను ముంచే పనిలో నిమగ్నమయ్యాడు ఓ షాడో కౌన్సిలర్. ఇలా పేద ప్రజలు పైసా పైసా కూడబెట్టుకుని కొందరు కబ్జాదారుల వద్ద జాగలు కొనుక్కుని... అందులో నిర్మాణాలు

మిగతా 2లో

## ఆనిశ వలలో అవినీతి అసిస్టెంట్




4లో

# TS POLICE ఇంకా TG POLICE కాలేదా..?

పోలీస్ శాఖ నుంచి మొబైల్ ఫోన్?కు వచ్చిన మెసేజ్?లో ఇంకా ఖ్రాూరాూ×జజు అనే పేరు దర్శనమిచ్చింది. ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఇప్పటికే మార్పు జరిగిపోయిన సందర్భంలో, ఇలాంటి సందేశం రావడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇది కేవలం ఒక మెసేజ్?లో వచ్చిన పదమార్పు సమస్యగా చూడలేం. పోలీస్ శాఖ రాష్ట్ర పరిపాలనలో అత్యంత కీలకమైన, ప్రజలతో నిత్యం ప్రత్యక్ష సంబంధం కలిగిన వ్యవస్థ. ఆ శాఖ నుంచి వచ్చే ప్రతి కమ్యూనికేషన్ కూడా ప్రభుత్వ అధికారిక విధానాన్ని ప్రతిబింబించాలి. ఒకవైపు ప్రభుత్వం ౧+ని రాష్ట్ర అధికారిక గుర్తింపుగా అమలు చేస్తుంటే, మరోవైపు పోలీస్ శాఖ ఇంకా ఖా నే కొనసాగించడం పరిపాలనా సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఇది ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా..? లేక సాంకేతిక వ్యవస్థల్లో మార్పులు పూర్తిగా అమలుకాకపోవడమేనా అన్నది
పోలీస్ శాఖనే స్పష్టం చేయాల్సిన విషయం. కానీ ప్రజల దృష్టిలో మాత్రం ఇది చిన్న విషయంగా ఉండదు. ఎందుకంటే ప్రభుత్వ నిర్ణయాలన్నీ అన్ని శాఖల్లో సమానంగా అమలవుతున్నాయా లేదా అనే భావన ఇలాంటి సందర్భాల ద్వారానే ఏర్పడుతుంది. తెలంగాణ గుర్తింపుకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం ఎంతో సున్నితంగా వ్యవహరిస్తున్న తరుణంలో, పోలీస్ శాఖ కూడా అదే స్పృహతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. మెసేజ్ సిస్టమ్స్, కంప్లైంట్ అక్?నాలెడ్జ్?మెంట్స్, అధికారిక కమ్యూనికేషన్లు ఇవన్నీ ప్రభుత్వ తాజా విధానానికి అనుగుణంగా TG POLICE గా మారితేనే పరిపాలనా ఏకరూపత నిలబడుతుంది. ఇది విమర్శగా కాకుండా, ఒక సానుకూల సూచనగా పోలీస్ శాఖ గ్రహిస్తే మంచిది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం ప్రతి శాఖ బాధ్యత. ఆ బాధ్యతను గుర్తించి, తెలంగాణ పోలీస్ శాఖ కూడా పేరు మార్పును అధికారికంగా, సాంకేతికంగా పూర్తి చేస్తే, అది ప్రభుత్వ నిర్ణయానికి గౌరవం ఇచ్చినట్లే కాకుండా ప్రజల్లోనూ స్పష్టమైన నమ్మకాన్ని కలిగిస్తుంది.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు






కుత్బుల్లాపూర్, నవతరం: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పండగ వెంకటేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శివారెడ్డి, నరసింహారెడ్డి, రాజుచారి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ యువజంటకు అభినందనలు

## సీనియర్ జర్నలిస్ట్ డా. నర్సింలు ఎల్లంపల్లి

హైదరాబాద్, నవతరం: పెళ్లిళ్ళకు లక్షలు, కోట్లు తగలబెడుతున్న ఈ రోజుల్లో ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా, భారీ ఖర్చు లేకుండా ఓ యువ ఐఏఎస్, ఐపీఎస్ జంట ఆదర్శ వివాహం చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఓ యువ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల జంట ఆదర్శ వివాహం చేసుకుంది. చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎలాంటి ఆడంబరం లేకుండా రిజిస్టర్ వివాహం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ డా. నర్సింలు ఎల్లంపల్లి మాట్లాడుతూ... చౌటుప్పల్ మండలం లింగారెడ్డి గూడెంకి చెందిన యువ ఐపీఎస్ అధికారిని శేషాద్రిని రెడ్డిని కడప జిల్లాకు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ రెడ్డి వివాహం చేసుకున్నారు. వధువు శేషాద్రిని రెడ్డి ప్రస్తుతం కుత్బుల్లాపూర్ డీసీపీగా పనిచేస్తుండగా... వరుడు శ్రీకాంత్



రెడ్డి ఐఏఎస్ ట్రైనింగ్?లో ఉన్నారు. పలువురు ఉన్నతాధికారులు, బంధుమిత్రులు వీరి వివాహానికి హాజరయ్యారు, వారికి అభినందనలు అన్నారు.

# తప్పుదోవ పట్టించే సమాచారాన్ని పరిగణలోకి తీసుకోం


ఆదేశించామన్నారు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ... నోటీసుకు అనుగుణంగా, కె.టి. రామారావు సిట్ / దర్యాప్తు అధికారి ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను విచారించడం జరిగింది. కేసుకు సంబంధించిన కీలక అంశాలను రాబట్టడంతో పాటు రికార్డులో ఉన్న సాక్ష్యాధారాలతో వాటిని విశ్లేషిస్తున్నాము. సాక్షులను ఎవరినీ సంప్రదించవద్దని లేదా ప్రభావితం చేయవద్దని ఆయనకు సూచించాము. అలాగే, అవసరమైతే విచారణకు మళ్లీ హాజరుకావాల్సి ఉంటుందని తెలియజేశామన్నారు. అదేవిధంగా, కె.టి. రామారావు విచారణ కేవలం క్రైమ్ నంబర్ 243/2024 కి సంబంధించి మాత్రమే జరిగిందని స్పష్టం చేస్తున్నాము. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్?సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే విస్తృత ఆరోపణలకు సంబంధించిన కేసు ఇది. ఫోన్ ఇంటర్?సెప్షన్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని, ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. దర్యాప్తు సంస్థకు ఇటువంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం,
నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో, ధృవీకరించని లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేయవద్దని ప్రజలను కోరుతున్నాము. చట్టబద్ధమైన, అధికారిక మార్గాల ద్వారా వెల్లడించిన వాస్తవాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు.

# ఛలో బాలాపూర్ కు తరలిన సూరారం హిందూజనం



కుత్బుల్లాపూర్, నవతరం: ఛలో బాలాపూర్ కార్యక్రమానికి సూరారం యువజన నాయకుడు కోలా శ్రీకాంత్ ఆధ్వర్యంలో వందలాది యువత స్వచ్ఛందంగా తరలివచ్చి కార్యక్రమానికి అపూర్వ ఉత్సాహాన్ని అందించారు. హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. మన దేవాలయాలు, ఆచారాలు, ధార్మిక విలువలను కాపాడుకోవడం ప్రతి హిందువు బాధ్యత అనే సందేశం బలంగా వినిపించింది. ఐక్యతతో ముందుకు సాగితేనే ధర్మం నిలబడుతుందనే భావనను ఈ కార్యక్రమం స్పష్టంగా చాటింది. యువతలో చైతన్యం రగిలించి, సమాజంలో ధార్మిక స్పృహను మరింత బలపరిచిన ఈ కార్యక్రమం రాబోయే రోజుల్లో హిందూ సమాజానికి దిశానిర్దేశకంగా నిలవాలని ఆకాంక్షిద్దామన్నారు కోలా శ్రీకాంత్.

# జీడిమెట్ల, గాజులరామారం ఉప కమిషనర్ల బదిలీ

కుత్బుల్లాపూర్, నవతరం: జీహెచ్ఎంసి పరిధిలో సాధారణ బదిలీల్లో భాగంగా పలు సర్కిళ్ల ఉప కమిషనర్లను స్థాన చలనం చేస్తూ కమిషనర్ ఆర్ వి. కర్ణన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న వి. నర్సింహను జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో జీడిమెట్ల సర్కిల్ నూతన ఉప కమిషనర్ గా డి. శంకర్ సింగ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శంకర్ సింగ్ యూసఫ్ గూడ సర్కిల్ నుంచి బదిలీ అయ్యి జీడిమెట్ల సర్కిల్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు. అలాగే గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్ పి. మల్లయ్యను ఎన్నికల అనుబంధ కమిషనర్ గా జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో గాజులరామారం నూతన ఉప కమిషనర్ గా శ్రీపాద రామేశ్వర్ ను నియమిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.


# వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కృష్ణ



హైదరాబాద్, నవతరం: హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర్లలో ఒకటైన గాజులరామారం చిత్తారమ్మదేవి జాతర ను పురస్కరించుకొని సీనియర్ నాయకులు తెలంగాణ సాయి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్ ను మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, దుండిగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ శంభీపూర్ కృష్ణ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# వాహన దొంగల అరెస్ట్

## రూ.50 లక్షల విలువైన బైకుల స్వాధీనం



మేడ్చల్, నవతరం: సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న నిందితులను మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకు చోరీలు అధికంగా నమోదవడంతో ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ క్రమంలో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామన్నారు. వీరు మొత్తం 18 బైకు చోరీలు చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారని తెలిపారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, పేట్--బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదయిందన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 303(2) కింద నమోదు చేశామన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. అరెస్టైన నిందితుల నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 12 రాయల్ ఎన్?ఫీల్డ్ బైకులు, 5 పల్సర్ బైకులు, ఒక ఎఫ్?జెడ్ వాహనం, ఒక వెండి కుంకుమ భరణి, ఒక వైర్ కట్టర్, ఒక మాస్క్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారన్నారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కేసు చేదనలో చకచక్యంగా వ్యవహరించిన మేడ్చల్ ఎస్ హెచ్ఓ సత్యనారాయణ, మేడ్చల్ డిఐ కిరణ్ కుమార్, మేడ్చల్ ఎస్?ఐ నవీన్ ను అభినందించారు.

# సీనియర్ జర్నలిస్టుకు సత్కారం



కూకట్పల్లి, జనవరి 24 (నవతరం): బాచుపల్లి పరిధిలోని సాయినగర్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో జర్నలిజం విభాగంలో జర్నలిస్ట్ గా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కరీంనగర్ జిల్లా వెల్గటూరు మండలానికి చెందిన జర్నలిజం విద్యార్థి వెంకటేశ్వర్లు వైద్యను జర్నలిజం శాఖ హెచ్వోడి డాక్టర్ సిహెచ్ పద్మప్రియ శాలువాతో సత్కరించి సన్మానించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిజం నిరంతరం పేదల పక్షాన, బడుగు బలహీనుల పక్షాన సమస్యల స్వరాన్ని వినిపిస్తూ, నిత్యం ప్రశ్నించే గొంతుగా దిశా నిర్దేశం చేస్తూ, ప్రజలలో చైతన్యం ఆత్మ నిబ్బరం, కలిగించి స్ఫూర్తిని రగిలించేదిగా ఉండాలని, విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి చాలా అవసరం ఉన్నదని, జర్నలిజం చదువుతున్న విద్యార్థులు ప్రజాసారథులుగా సమాజంలో మార్పు కోసం ప్రతిక్షణం పాటుపడేవారిగా ఉండాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం శాఖలో ఐకమత్యంతో తోటి విద్యార్థుల పట్ల సంఘటితంగా కార్యక్రమాలు నిర్వహించటం తనకు సంతోషం కలిగించిందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, రాబోవు తరానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆమె తెలిపారు. సన్మాన గ్రహీత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన 25 ఏళ్ల జర్నలిస్టుగా ఎన్నో కథనాలు ప్రచురించి నాణ్యతతో కూడిన వార్తలనందిస్తూ పాఠకుల మన్ననలు పొందానని,జర్నలిజం విద్యార్థులు సత్కరించి, గౌరవించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ సత్కారం నాకు జీవితంలో మరపురానిదని తెలియజేశారు.

# భూకబ్జాలో నయా ట్రెండ్

చేపట్టాలంటే రెవెన్యూ అధికారులు ఎక్కడ కేసులు నమోదు చేస్తారోననే భయంతో చాలా మంది పేదలు ఆ స్థలాలను అలాగే వదిలేస్తున్నారు ఇటు కబ్జాదారులకు చదివించుకున్న డబ్బులు తిరిగిపొందలేక, అటు బరితెగించి ఇండ్లు కట్టుకోలేక వీరు పడుతున్న తిప్పలు అన్నీ ఇన్నీ కావు. ఇదే అనువుగా చేసుకుంటున్న ఈ షాడో కౌన్సిలర్ ఎవరు అమాయకంగా ఉన్నారో చూసి తన అనుచరులైన ఓ గంజాయి బ్యాచ్ తో స్కాన్ చేసుకుంటాడు సదరు మాస్టర్ మైండ్. అనంతరం ఈ ప్లాట్ నాది, నేను కొనుక్కున్నాను అంటూ అందులో ఎంట్రీ ఇస్తాడు. ఆపొసిట్ పర్సన్ తిరగబడితే గమ్మునుంటాడు... లేదంటే, ఆ ప్లాట్ మాయం అయినట్టేనంటున్నారు స్థానిక ప్రజలు. ఇలా సదరు షాడో కౌన్సిలర్ చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214 లో వేసిన వేశాలకు అంతే లేదు. మొన్నటికి మొన్న డబ్బా శీను కిరాణ దుకాణం పక్కనే ఒక పేదవాడు బేస్మెంట్ నిర్మించుకుంటే... అది ఎలాగూ వర్కవుట్ కావట్లేదని తెలుసుకుని, ఇది 40 ఫీట్ల రోడ్డు చేస్తాను అంటూ ఆ బెస్మెంట్, పక్కనే ఉన్న ఇల్లును రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి తీయించేశాడు. కొంచెం ముందుకెలితే... ఇది నా ప్లాట్, రెండు లక్షలు ఇవ్వండి లేకపోతే.. ఇది రోడ్డులో పోతుంది అంటూ ఓ మరాఠా కుటుంబాన్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశాడు. అది వర్కవుట్ కాక వదిలేశాడు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఓ కంపెనీకి 60 గజాల ప్రభుత్వ భూమి తప్పుడు పత్రాలతో అమ్మి సొమ్ము చేసుకుని... సదరు కంపెనీకి మేడ్చల్ జిల్లాలోకి ఎంట్రీ ఇచ్చాడు. సదరు కంపెనీ యజమాని ఇదే ఆసరాగా చేసుకుని మేడ్చల్ జిల్లాలోకి దర్జాగా తన కంపెనీ రెండో గేట్ ను ఏర్పాటు చేసుకున్నాడు. ప్రస్తుతం స్థానిక పోలీసులను మభ్యపెట్టి జెండా పక్కనున్నటువంటి ఓ ముసలి అవ్వ జాగాను మాయం చేసే పనిలో ఉన్నారు ఈ కబ్జాదారుల బృందం. ఇలా అనుకున్నారో లేదో.. అలా కబ్జాకు తెరలేపారు. అందులో భాగమే ఈ డబ్బా ఏర్పాటు అంటున్నారు. స్థానిక ప్రజలు. ఇదే ప్రభుత్వ భూమిలో రెండు ఓ సారి చిన్న రూము నిర్మించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. సదరు గ్యాంగ్ లీడర్. అలా పెర్మనెంట్ రూములు కట్టి డబ్బులు వృధా చేసుకోవడం కంటే.. ఇలా




టెంపోరరీ డబ్బాలు వేసుకుంటే వర్కవుట్ అవుతుందని అనుకున్నారేమో... అదే తరహాలో తన ప్లాన్ ఎగ్జిక్యూట్ చేశారు. దీనికి స్థానిక రెవెన్యూ అధికారుల పూర్తి మద్దతు ఉందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇలాగే కొందరిని మాయమాటలు చెప్పి ఇండ్లు కట్టిస్తాం... మాకు డబ్బులు ఇవ్వండి, లేదంటే మీరు ఇండ్లు కూలగొట్టిస్తాం అంటూ ఓ పనికిమాలిన పని చేసి, ఓ మహిళ ఇంటిని కొల్చివేయించారు. అనంతరం సదరు మహిళ వీరిపై చేసిన ఫిర్యాదుతో... స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. అయినా ఇప్పటికీ అరెస్ట్ కాలేదు... అలా ఉంటది మరి వీళ్లతోటి... చర్చి గాగిల్లాపూర్ సర్వేనెంబర్ 214 లో ఒక ముల్లా గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ తన సత్తా చాటుకుంటున్నాడు. ఎవరైనా పిజి ప్రభుత్వ భూమి కదా ఇందులో మేము ప్లాట్లు కొనుక్కొని మోసపోతే మాకేఇబ్బంది కదా అనే అడిగే ప్రయత్నం చేస్తే మీకు ఆ ఇబ్బంది ఏమీ లేదు స్థానిక ఎమ్మార్వో నాకు చాలా దగ్గర మనిషి, నేను ఎంత చెబితే అంతా, నేను ఇప్పటికే 50 కి పైగా ఇండ్లు నిర్మించి ఇచ్చాను, ప్రభుత్వ భూములు ఇండ్లు కట్టడం అంటే నాకు చాలా సరదా... జిల్లా కలెక్టర్ వచ్చిన నన్ను ఏం చేయలేడు అంటూ ఒక కబ్జాదారుడు ప్రగల్బాలు పలుకుతూ చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబరు 214 లో తన సత్తా చాటుకుంటున్నాడు. ఇదంతా గమనిస్తున్న స్థానిక ప్రజలు ఏం చేయాలో తెలియక కొన్ని సందర్భాల్లో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఫిర్యాదులు అందినా కూడా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు దండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ అధికారులు. అందుకు ప్రధాన కారణం ఒక్కో ప్లాట్ కి లక్ష రూపాయలు అంటూ వసూలు చేస్తూ.. స్థానిక కావాలికార్లు రెవెన్యూ ఉన్నత అధికారులను మభ్యపెడుతున్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఇక్కడ నిర్మించిన అక్రమ నిర్మాణాలే... ప్రభుత్వ భూముల్లో రేకుల షెడ్లు, గుడిసెలు, అక్రమ నిర్మాణాలు నడుస్తూ ఉన్న గాగిల్లాపూర్ స్థానిక కావాలి కార్లు మాత్రం తమకు కావాల్సినంత దండుకొని తమకేమీ తెలియదు అన్నట్టు వ్యవహరిస్తూ రెవెన్యూ అధికారులను మభ్యపెడుతున్నారు. ఇప్పటికైనా మల్కాజ్గిరి రెవెన్యూ డివిజన్ అధికారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కల్పించుకుని ప్రభుత్వ భూములను కాపాడి తర్వాతి తరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అలాగే ప్రభుత్వ భూములు ఆక్రమిస్తూ కొన్ని లక్షల రూపాయలు దండుకుంటున్న కేటుగాళ్లపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేసి జైలు పాలు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఆనిశ వలలో అవినీతి అసిస్టెంట్

### రూ.2 లక్షల లంచం తీసుకుంటూ తహసీల్దార్ కార్యాలయ ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్

ఆదిలాబాద్, జనవరి 23, నవతరం : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్?గా పనిచేస్తున్న కటకం విద్యాసాగర్ రెడ్డి తెలంగాణ అనిశా (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుని పేరిట ఉన్న 8.35 ఎకరాల భూమికి సంబంధించిన సాదా బైనామా రిజిస్ట్రేషన్ దస్తావేజును ప్రాసెస్ చేసి పంపించేందుకు లంచం డిమాండ్ చేసిన విద్యాసాగర్ రెడ్డి, ఫిర్యాదుదారుని నుంచి రూ. 2,00,000/- లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్?హ్యాండెడ్?గా పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అనిశా అధికారులు వలపన్నించి ఈ దాడిని విజయవంతంగా నిర్వహించారు. ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి కలకలం రేగింది. నిందితుడిపై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

